15వ కథ

# దక్షిణం వేపు వాటా

## శృంగార కథా మాలిక

రజనికి 'స్కూల్ గర్ల్ క్రష్' అంటే ఏమిటో తెలుసు - తనూ ఆ దశలో కొంతకాలం వుంది కాబట్టి. తను హైస్కూల్లో వుండే రోజుల్లో ఓ సినిమా ఏక్టరంటే పడి చచ్చేది. డ్రిల్లుమేష్టరంటే ఇంకా పడి చచ్చేది. పెద్దయ్యేక ఆ ఏక్టరంటే ఎందుకంత వెర్రిపడిందోని ఆశ్చర్యపడింది. 'నలభై యేళ్ల మనిషి కాలేజీ స్టూడెంట్‌నని నమ్మించడానికి ప్రయత్నిస్తూ గంతులేస్తే' తనెలా చూసిరదో, ఇష్టపడిందో తనకే అర్థంకాలేదు. అలాగే 'ఆ డ్రిల్లు మేష్టార్లో ఏ ప్రత్యేకత ఉందని అతని వెంట పడ్డానా' అని విస్తుపోయింది.

కానీ ఆ స్టేజిలో ఆ క్రష్ ఉండడం సహజం. అది ఉన్నవాళ్లు ఎటువంటి అవస్థలు పడతారో తనకు బాగా తెలుసు. ఆ ఏక్టరు సినిమా విడుదలైన రోజున మొదటి ఆట చూడడానికి క్లాసులు ఎగ్గొట్టి ఇంట్లో అబద్దాలు చెప్పడానికీ, సినిమాకు డబ్బులు సంపాదించడానికీ ఎంత కష్టపడిందో తనకు ఇంకా గుర్తుంది. డ్రిల్లుమేష్టారి దృష్టిలో పడడానికి గేమ్సు రూమ్ చుట్టూరా ప్రదక్షిణలు చేస్తూంటే హెడ్ మిస్ట్రెస్ కంటబడడం, క్లాసులో తక్కిన ఆడపిల్లలు తనని గేలిచేస్తూంటే వుడుక్కోవడం, డ్రిల్లుమేష్టారి ఇల్లు వున్న పేటలో తిరుగుతూంటే రౌడీలు వెంటబడడం - అవీ మర్చిపోలేదు.

అయితే ఈ 'క్రష్'కు గురయ్యి నలిగిపోయేవాళ్ల అవస్థ ఎటువంటిదో తనకు అప్పుడు తెలియదు. ఇప్పుడు తెలుస్తోంది - తన భర్తను చూస్తూంటే అతనంటే పడి చచ్చే శాల్తీ పక్కింటి సరోజ. కాలేజీలో చదువుతున్న స్కూల్ గర్ల్ లక్షణాలు పోలేదన్నమాట! ప్రతీ ఆడపిల్లకీ ఈ పాటికి కాస్త మెచ్యూరిటీ వచ్చి ఉంటుంది. ఈ పిల్లకు ఇంకా రానట్టుగా ఉంది. అందుకే తన భర్త రంగారావు నవ్వినా, నవ్వకపోయినా, మాట్లాడినా, మాట్లాడకపోయినా - అతని ప్రతీ చర్యా ఆమెకు అందంగానే కనబడసాగింది. ఈ వాటాలో వచ్చి నెల్లాళ్లు కూడా కాలేదుకానీ అతని జీవిత చరిత్ర యావత్తూ తన చేత చెప్పించుకొంది - ఒక్క విషయం కూడా వదిలి పెట్టకుండా.

అతను ఏ పనిచేసినా దాని వెక్కాల ఏదో పెద్ద అర్థం వుందనే ప్రగాఢ నమ్మకం పెంచుకుంది. పెంచుకుంటే పెంచుకొంది తననీ అలాగే అనుకోమని దుంప తెంచుతుంది. ఈయన్ని తను తీసి పారేసినపుడు ఈ పిల్ల చాలా ఇదైపోయి కళ్లనీళ్లు పెట్టేసుకొంటుంది. 'రంగారావు అంకుల్' సామాన్యుడు కాదుట. అతన్ని పువ్వుల్లో పెట్టి చూసుకోవాలిట!' గాడిదగుడ్డు!

ఈయన ఎక్కడ నుంచీ దిగిరాలేదు. మామూలు గ్రాడ్యుయేటు. చిన్నపాటి ఉద్యోగం. ప్రత్యేకమైన అభిరుచులూ లేవు, ప్రావీణ్యతా లేదు. దీనిలోనూ ఇప్పటి దాకా పేరు ప్రఖ్యాతులు సంపాదించలేదు. అందువల్ల ఆయన ఇంద్రుడూ, చంద్రుడూ అని ఎవరైనా అంటే తనకు మండుతుంది. కానీ సరోజకు మాత్రం రంగారావు నచ్చడానికి ఓ సంఘటన కారణమైంది.

ఇంటికొచ్చిన పదిరోజుల్లోనే కాంపౌండులో దొంగ పడ్డాడు. వేసవికాలం, రాత్రి, తలుపులూ, కిటికీలూ చాలా వాటాల్లో తీసే వున్నాయి. పెరట్లో కొంతమంది మంచాలు వాల్చుకుని పడుకున్నారు. కరెంటులేదు. ఎవళ్లో 'దొంగ, దొంగ' అన్నారు. అందరూ లేచి కంగారుపడ్డారు. దొంగాడు ఏ మూలనక్కాడో ఎవరికీ తెలీదు. దగ్గరకెళితే కత్తితో పొడుస్తాడని అందరికీ భయం. రంగారావు మాత్రం ధైర్యంగా ఇల్లిల్లూ వెతికాడు, దొంగాడు కప్పెక్కితే తనూ ఎక్కాడు, వాడు పక్కింటి పెరట్లోకి దూకితే తనూ దూకేడు. చివరికి పరిగెట్టి వాడిని పట్టుకొని కొయ్యకు కట్టేసి చచ్చేట్టు కొట్టేడు. ఎగిరెగిరి తన్నాడు. తనకు అదంతా బీభత్సంగా అనిపించింది. కానీ సరోజకు మాత్రం 'హీరోయిన్'గా అనిపించింది. నిద్రలో లేచి వచ్చారేమో లుంగీ తప్ప ఒంటి మీద ఏమీ లేదు ఆయనకు. ఆయన ఛాతీకేసి అలా చూస్తూనే వుండిపోయింది. తను గమనిస్తున్నానని తెలిసినా కళ్లు తిప్పకోలేదు.

ఆ తరువాత నుంచీ మొదలయింది ఆరాధన. అతను ఎక్కడికి వెళ్లినా ఆమె చూపులు వెనక్కాలే వెళ్లేవి. ఇంట్లో చొక్కా వేసుకోకపోవడం మన మొగాళ్లకి పెద్ద దురలవాటు. ఇంతకు ముందు తను పెద్దగా పట్టించుకోలేదు కానీ ఇప్పుడు మాత్రం 'చొక్కా వేసుకోవచ్చు కదా!' అని మొగుడికి చెప్పనారంభించింది. 'హైస్కూల్లో చదివే ఇద్దరు పిల్లలున్నారు. ఇప్పుడు నా వెంట ఎవరు పడతారు?' అన్నాడోసారి రంగారావు. తనేం జవాబు చెప్తుంది?

సరోజ అడగటం మొదలెట్టాక మొగుణ్ణి పరిశీలనగా చూసింది. నలభై దాటినా శరీరం బాగానే వుంది. మంచి అథ్లెటిక్ బాడీ. కాలేజీలో ఛాంపియన్ అని చెప్పిన విషయం గుర్తొచ్చింది. బొజ్జరాలేదు. బట్టతల రాలేదు జుట్టు నెరవలేదు. చురుగ్గా వుంటాడు. అయితే మాత్రం? అందగాడు కాదుగా. సరోజకు ఎందుకంత వెర్రి?

ఆ వెర్రి అలాగే వుంచుకున్నా ఫర్వాలేదు. పత్రికల్లో చూసి ఏవో పిండి వంటలు తయారు చేయడం, పట్టుకొచ్చి ఆయనెదురుగా ఇవ్వడం. 'ఎలా వుందో చెప్పండంకుల్' అని డైరెక్టుగా మాట్లాడడం. తనకి వంట చేయడమంటే విసుగు. పిండి వంటలు తనవల్లకావు. ఈ పిల్ల అప్పనంగా తెచ్చి ఇస్తూంటే


బాసూప్రసాద్

ఈయనకీ, పిల్లలకీ నచ్చాయా? 'సరోజను చేసుకొనే వాడు అదృష్టవంతుడు' అన్నారోసారి ఆమె తెచ్చినది తింటూ.

తనకు చ్రరున కోపం వచ్చింది. 'మరి నన్ను చేసుకొన్నవాడు దౌర్భాగ్యుడా'? అని అరిచింది. ఆయన తెల్లబోయేరు. అవును! కథకు నాయకుడు ఆయనే అయినా ఆయనకు తెలియకుండానే కథ నడుస్తోందిగా. కోపం ప్రదర్శించడం ద్వారా తనే అది బయట పెట్టినట్టయింది.

ఆయన అప్పటికి ఏమీ మాట్లాడకుండా వూరుకొని రాత్రి అనునయంగా అడిగేరు' ఎందుకంత కోపం వచ్చింది?' అంటూ.

అప్పటికి తనకూ తెలివివచ్చింది. 'అబ్బే, ఏమీ లేదు' అంటూ ఏదో సర్దిచెప్పేసింది. ఇతరులు తన వెంటబడడమనేది ఆడవాళ్లకు ముందు నుంచీ అనుభవంలోకి వస్తుంది. అందుకని వాళ్లు కంట్రోలు తప్పరు. కానీ మగవాళ్లకి ఇది కొత్త అనుభవం కాబట్టి కంట్రోలు తప్పుతారు, వెర్రివేషాలు వేస్తారు. ఈ గొడవ తప్పాలంటే ఇక్కడ నుంచి ఇల్లు మారదామంటే ఆయన ఒప్పుకోరు.



అనవసరపు ఖర్చంటూరు. సరోజనే మార్చాలి.

సరోజను ఎటునుంచి నరుక్కు రావాలని ఆలోచించింది. భర్త 'హీ–మాన్'లా వుండి తన 'షీ–వుమన్'లా వుండక పోవడం వలన తామిద్దరిమధ్య అగాధం ఏర్పడి వుంటుందనుకొని దాన్ని పూడ్చడానికి సరోజ వుబలాటపడుతుందేమో! అందువల్ల 'తన భర్త తననెంత ఆదరంగా చూసుకుంటాడో, పెళ్ళయి ఇన్నేళ్ళయినా తమ మధ్య ఎంత సాన్నిహిత్యం వుందో, ఒక్కరోజు కూడా విడిచి ఎలా వుండలేదో' రోజుకు కొద్దికొద్దిగా చెప్పనారంభించింది.

సరోజ అన్నీ శ్రద్ధగా వింటే తనిచ్చిన 'బ్రెయిన్‌వాష్' పని చేసిందని ఎంతో సంతోషించింది. కానీ పదిహేను రోజులు పోయేక సరోజ గొంతు విప్పింది. 'ఆంటీ. నా దగ్గర చాలా మంది చెప్పిన దాన్నిబట్టి మగవాళ్ళు పెళ్ళయిన కొత్తల్లోనే భార్య మీద మోజు చూపిస్తారని తర్వాత పట్టించుకోరని నేననుకున్నాను. కానీ అంకుల్ పద్ధతే వేరు. చెంత చేరిన మనిషి విలువ గుర్తించి ఎల్లకాలం మనసులో వుంచుకుంటారన్నమాట. అసలు మగవాడు అంటే ఆయన కదా ఆంటీ!' అటువంటివాడితో జీవితం పంచుకున్న వాళ్ళదే అదృష్టం. పోనీ పరిచయం వున్నా చాలు. మనుషులు ధన్యులవుతారు' అంటూ అలాగే మైమరచిపోయి వుండిపోయింది.

తను ఇక ఏం చెబుతుంది? ఏం చెప్పినా ఎదురు తిరిగేట్టు. వుంది. ఊరకున్నంత ఉత్తమం లేదు.

కానీ డిసెంబర్ 31 నాటి హడావిడి చూసాక మాత్రం తను వూరుకోలేక పోయింది. ఆవేళ 'కొత్త సంవత్సరానికి స్వాగతం' అంటూ 31 రాత్రి తొమ్మిది గంటలకే ఆటల పోటీలు, అంత్యాక్షరీ అన్నీ ఏర్పాటు చేశారు. మ్యూజికల్ చెయిర్స్ ఆడేటప్పుడు సరోజ ఆయన్ని అంటిపెట్టుకుని వెనక్కాల వెనక్కాలే తిరిగింది. ఒళ్ళంతా ఆయనకు తెగరాసింది. పాపం ఆయన ఇదేమీ పట్టించుకోలేదు. ఆటమీదే ధ్యాస. చివరికి ఆయన ఓ కుర్చిలో కూర్చున్నాక, సరోజ కూడా అదే కుర్చీలో కూర్చోబోయినట్టు నటించి, ఆయన ఒళ్ళో కూలబడినప్పుడు మాత్రం గమనించారు. భలేదానివి లే... లే... అంటూ చేతుల్తో బుజాలు పట్టి లేవనెత్తారు.

అంత్యాక్షరి జట్లు ఏర్పాటు చేసినప్పుడు దంపతులిద్దరు ఒక టీములో వుండకూడదన్నారు నిర్వాహకులు. నిర్వాహకులు ఇంకెవరు? సరోజ, దాని ఈడు కుర్రగాంగే. తనో టీము, ఆయనోటీము. సరోజ ఆయన టీములో చేరింది. ఆయన్ని టీము లీడరంది. పక్కనే ఆనుకుని తను కూచుంది. 'ఈయనకేం పాటలొచ్చని లీడర్ని చేశారు' అని తను ఆశ్చర్యపడింది కానీ అంత్యాక్షరి సాగుతుంటే ఆయనకు పాత పాటలు చాలా తెలుసని తనకు తెలిసొచ్చింది. 'రంగారావు గారు ఆటల్లోను ఫస్ట్ ప్రైజ్ కొట్టేశారు. పాటల్లోనూ ఫస్టే' అంటూ అందరూ మెచ్చుకున్నారు. సరోజైతే మరీను. షేక్‌హాండ్ల మీద షేక్‌హ్యాండిచ్చేసింది. ఆయనకీ సిగ్గేసి షేక్‌హాండ్ ఇచ్చిన తర్వాత తన అరచేయి కేసి చూసి నలుపుకోవడం మొదలు పెట్టారు.

అసలైన ఘోరం 'పాసింగ్ ది పార్సిల్స్' ఆటలో జరిగింది. సరోజకు వచ్చిన చీటీమీద 'నీకు కుడివైపు వున్న అయిదో మనిషిని ముద్దుపెట్టుకో' అని వుంది. అయిదో మనిషి తన భర్తే. ఇదంతా సరోజ చేసిన కుట్రే. ఆ చీట్లు తయారు చేసినదే అది. దానిమీద గుర్తు ఏదో పెట్టుకుని అదే తీసుంటుంది. అందరూ గుండ్రంగా కూచున్నప్పుడు ఆయన కూచున్నాక లెక్క పెట్టుకుని తను కూచుని వుంటుంది.



అయినా ఇలాంటి చీటీలు ఆటలో వుండకూడదు. కానీ ఆ మాట ఎవరూ అనలేదు. తనంటే బాగుండదు. 'కమాన్ సరోజా కమాన్' అని అందరూ ఒకటే గోల. ఈ రౌడీ లేచి ఆయన ఎదురుగా కూచుంటే ఆయన సిగ్గుపడి తనకేసి చూశారు. కోపం మనస్సులో దాచుకొని తను నవ్వుతూ చూసింది. పదిమందిలో బయట పడలేం కదా' బుగ్గమీద ముద్దు పెట్టుకుంటున్నట్టుగా దగ్గరి దాకా వచ్చి పెదాల మీద సుతారాంగా ముద్దుపెట్టేసింది. భటా చోర్! అందరూ ఒకటే చప్పట్లు, ఈలలు. నవ్వులు. ఆడాళ్ళ దగ్గర్నుంచి. ఇదేమిటే పోకిరీదానా?' అని ఖండిచిన వాళ్ళు ఒక్కరూ లేరు. లోకంలో విలువలు మారిపోతున్నాయి. ఎవరికీ ఎబ్బెట్టుగా తోచలేదు తనకు తెలీదు. తన పిల్లలు కూడా చప్పట్లు, కేరింతలు కొట్టారు. తనూ నవ్వుమొహం పెట్టాల్సి వచ్చింది.

అందరికీ హేపీ న్యూ యియర్ చెప్పి పక్కమీద చేరే సరికి భర్త మంచి హుషారులో వున్నాడేమో దగ్గరకు లాక్కోబోయేడు. చెయ్యి విసిరి కొడదామనుకొంది. అంతలోనే అనిపించింది. సరోజ చొరవ చూపిస్తే భర్తను ఆపగలిగేది తనమీద ప్రేమ ఒక్కటే. తను విదిలిస్తే ఆ, సాకుతో తనకు తాను నచ్చచెప్పకొని భర్త సరోజను చేరదీయవచ్చు. అందువల్ల చిరాకు మనసులోనే అణచుకొని భర్తతో కలిసింది. అప్పుడే కొత్త సంవత్సరంలో మొట్టమొదటి నిర్ణయం తీసుకొంది.

రంగారావు మంచి ఉషారుగా వున్నాడు. సరోజలాంటి పిల్ల తనంటే పడి చావడం ఒక కారణం. రెండోది అన్నగారబ్బాయి మధును ఇక్కడికి రప్పించమని భార్య స్వయంగా సూచించడం. నిజానికి అన్న తన గురించి ఎంతో చేశాడు. వాళ్ళబ్బాయి మధు నిరుద్యోగిగా వున్నాడు. 'మీ ఊరొస్తే ఉద్యోగాలు బాగా దొరుకుతాయట. పంపించమంటావా?' అని ఆయన రాసినా తను జవాబివ్వలేక పోయాడు. 'ఉద్యోగం ఎప్పుడు దొరుకుతుందో, నెలల తరబడి బంధువుల్ని పోషించడానికి మనకెక్కడ కుదురుతుంది?' అని రజని అభ్యంతర పెట్టేది. అలాంటిది, ఏకళనుందో తనే రమ్మనమంది. వెంటనే ఉత్తరం రాసేశాడు.

మధు వచ్చిన వారం రోజులకే నచ్చేడు. మార్కులన్నీ బాగా వచ్చాయి. పర్సనాలిటీ కూడా బాగుంది. తను కాలేజీలో చదివే రోజుల్లో ఎలా వుండేవాడో అచ్చు అలాగే వున్నాడు. అన్న కొడుకు కదా. పోలిక లెక్కడికిపోతాయి? ఉద్యోగం దొరకడం కష్టం కాదు. గట్టిగా ప్రయత్నిస్తే. బుద్ధిమంతుడు కూడా. ఇంట్లో పనులు చేసిపెడతాడు. అనవసరమైన విషయాలజోలికి పోడు.

సరోజ కొత్త సంవత్సరం నుండి తన కూతురికి లెక్కలు చెప్తానంటూ సాయంత్రం వస్తోంది. తను సరిగ్గా ఆఫీసు నుంచి వచ్చేటైముకి వచ్చి కూర్చుంటుంది. తనను ఆఫీసు విశేషాలు అడుగుతుంది. ఓ పక్క ట్యూషన్ సాగుతుంది, మరోపక్క తనతో కబుర్లూ సాగుతాయి. మధు ఇదంతా చూసినా 'ఆపిల్ల ఎవరు చిన్నాన్నా?' అనికూడా అడగలేదు. 'పాపకు లెక్కలు నేనే చెప్తాను' అంటూ పానకంలో పుడకలా అడ్డురాలేదు.

రజని ఇదేమీ పట్టించుకోలేదు. తన ధోరణి తనదే, ఆయితే సరోజతో సినిమాకెళ్లినప్పుడు మాత్రం పసిగట్టినట్లు తనకు అనుమానం వచ్చింది. నిజానికి ఆవేళ ఆఫీసు నుంచి వస్తుంటే మధ్య దారిలో సరోజ కనబడింది రెండు సినిమా టిక్కెట్లు చేత్తో పట్టుకొని. 'సినిమాకు వెళదాం రండి. మీ కోసమే దారికాశాను' అంటూ చంపుకుతింది. ఆడపిల్ల అలా వత్తిడి చేస్తే తనేం చేయగలడు? వెళ్లాడు. హాల్లో తను సంకోచపడుతుంటే ఆమే చొరవ చూపించి తన చేతిని లాక్కుంది. ఇక తనకూ

ఉషారువుట్టి చేతిని ఒళ్లంతా పాకించాడు. వదులు చేయగలిగినంత మేరకు బట్టలు వదులుచేసి తోడ్పడింది సరోజ. ముద్దుపెట్టుకోడానికి మాత్రం కుదరలేదు.

ఇంటికొచ్చాక ఏదోసాకు చెప్తే రజని నమ్మి వూరుకుంది. కానీ మర్నాడు పొద్దున క్రితం రాత్రి సినిమాలో పాట 'హమ్' చేస్తూంటే "సరోజా ఆపాటే పాడుకుంటోంది, మీరూ అదే పాట పాడుతున్నారు. కొంపదీసి ఇద్దరూ కలిసి సినిమాకెళ్లారేమిటి?" అంది మామూలుగానే. గతుక్కుమన్నా సర్దుకుని "పొద్దున్నే రేడియోలో ఆపాట వచ్చిందిగా. అదే గుర్తొచ్చి పాడుకుంటున్నాను. సరోజా వినేదేమో" అని బుకాయించాడు. రజని "ఎప్పుడొచ్చింది ఆపాట ?" అని తరచి అడగలేదు. బతికిపోయాడు.

మధు ఉద్యోగ ప్రయత్నాలు సాగుతున్నాయి. రంగారావు గట్టిగానే ప్రయత్నిస్తున్నాడు. రజని మధుని అప్యాయంగానే చూస్తోంది. అన్నిట్లోనూ ఉత్సాహపరుస్తోంది. కొన్నిట్లో అతను ఉత్సాహం చూపలేదు.

ఓరోజు రాత్రి దుప్పట్లు మార్చడానికి రజనికి రంగారావు సాయం చేస్తున్నాడు. పరుపు కింద నుంచి నిరోధ్ పాకెట్టు కింద పడింది. ఇద్దరూ మొహామొహాలు చూసుకున్నారు. రంగారావుకి ఎప్పుడో ఆపరేషన్ అయింది. నిరోధ్ పాకెట్టు ఇంట్లోకి రావలసిన అవసరం ఏముంది? రంగారావు రజనికేసి సంగతేమిటన్నట్టు చూశాడు. రజని "మీరేమీ అనుకోనంటే చెప్తాను. ఇవేళ మధ్యాహ్నం పిల్లలు స్కూలుకెళ్లారు. నేను కుట్టు క్లాసుల కెళ్లాను. మధు ఒక్కడూ ఇంట్లో వున్నాడు. సరోజకి కాలేజీ సెలవులు కాబట్టి వస్తూపోతూ వుంటుంది. వాళ్లిద్దరి పనే అనుకుంటా. చూడండి రెండు నిరోధ్‌లు అయిపోయాయి. ఇంటికి రాగానే దుప్పట్లు నలిగి వున్నట్లు అనిపించింది. అందుకే అంతగా మాయకపోయినా మారుద్దామన్నాను. మధు బుద్ధిమంతుడే. సరోజ అతన్ని చెడగొట్టినట్టుంది అంది.

రంగారావు ఆలోచనలో పడ్డాడు. రజని చెప్పిందిం జరగడానికి ఆస్కారం ఉంది. సరోజకి తనంటే వెర్రి. మధు తనలాగే ఉంటాడు. యవ్వనంలో ఉన్నాడు. అందువల్ల వాడంటే మోజుపడి వుంటుంది. తనతో వ్యవహారం మందకొడిగా సాగుతోంది. సినిమాకు లాకెళ్లి పదిహేను రోజులయినా తను మళ్లీ చొరవ తీసుకొని ఏ లాడ్జికో లాకెళ్లిలేదు. వయస్సులో వున్న పిల్ల. ఉరకలేస్తోంది. హాల్లోనే అంత ఇదిగా ఒళ్లప్పగించిన మనిషి మొగాడు ముందుకు దూకి మిగతాపని పూర్తిచేయాలని ఆశించడంలో ఆశ్చర్యంలేదు. కానీ తన ఇబ్బందులు తనవి. తనకి అంత అవసరమూ లేదు. చక్కటి భార్య వుంది. అప్పుడప్పుడు సరదాగా, తన అహం తృప్తిపడేటట్టు పైపైన సాగించినా తనకు నష్టంలేదు.

కానీ ఇవన్నీ ఆ అమ్మాయి ఎలా అర్థం చేసుకోగలదు? తనను కొన్నంత తెగువ కనబరచనప్పుడు వదిలిపెట్టేసింది. మధుని పట్టింది. తనను అడ్డం పెట్టుకొని ట్యూషన్ల పేరుతో మధుని ముగ్గులో లాగి వుంటుంది. కుర్రాడు, వాడికేముంది? పెళ్లాం, పిల్లలు లాంటి బాదర బందీ లేదు. అందమైన పిల్ల వచ్చి ఒళ్లో పడుతోంది. హనానం చేసి వదిలిపెట్టి వుంటాడు. రజని కుట్టు క్లాసులు వారానికి రెండు రోజులు. అంటే వీళ్ల కలయిక వారానికి రెండుసార్లన్నమాట. ఒకవేళ బయట సినిమాలకు వెళితే అది బోనస్ అన్నమాట.

రంగారావు మనసు బాధపడింది. తన కేండిడేటు పార్టీ ఫిరాయించినందుకు తనకు పూర్తి హక్కుందనుకొన్న వస్తువు మధు పరం అయిపోయినందుకు. 'కుర్రవాడు మధుని మరిగిన తర్వాత సరోజిక తనకు తిరిగి దక్కడం అసంభవం. కానీ మధుని కొనసాగనీయకూడదు. తన మనిషిని కాజేస్తాడా? వెధవ. వీళ్లిద్దర్నీ దూరం చేయాల్సిందే. కానీ ఎలాగ? అన్నయ్య దగ్గరికి పంపించేద్దామంటే బాగుండదు. ఇన్నాళ్లకు అన్నయ్యకు ప్రత్యుపకారం చేస్తానని కబుర్లు చెప్పి, ఉద్యోగం దొరకకుండానే పంపేయడం బాగుండదు. ఇల్లు మారడం ఒక్కటే ఉపాయం.'

ఇల్లు మారుతూంటే రజని నవ్వుకుంది. తన వస్తువు అవతలి వాళ్లు కాజేస్తే ఎంత బాధ కలుగుతుందో రంగారావుకి కూడా తెలిసి వచ్చినందుకు. తనొక్కత్తే ఆ బాధపడింది ముందులో. సినిమాకు ఇద్దరూ కలిసి వెళ్లారని తెలియడంతో నిరోధ్ కొనుక్కొచ్చి నాటకమాడింది. భర్త సులభంగా నమ్మేడు. పాపం మధు, బుద్ధిమంతుడు. సరోజకి అతనంటే ఇష్టమని అబద్ధాలు చెప్పి వాళ్లిద్దర్నీ సంధాన పరుద్దామని చూసినా 'ఈ గొడవలన్నీ ఎందుకు పిన్నీ' అంటూ తప్పించుకున్న మంచివాడు. తన స్వార్థంకొద్దీ అతనిమీద బురద చల్లింది. పోన్లే, ఈయన ఎవరితోనూ ఆ మాట ఎత్తకపోవచ్చు. భగవంతుడు తన పరిస్థితి అర్థం చేసుకొని మన్నిస్తాడు అనుకొని సర్దిచెప్పుకుంది.

ఇదీ రజని కథ. ఆర్నెల్ల తర్వాత వచ్చేసరికి రంజిత్ కనబడ్డాడు. ●

72వ పేజీ తరువాయి.

తల్లీ అన్నట్టు' నాలిక బైటపెట్టి కొట్టి పారెయ్యడం సుభద్ర వంతయ్యింది.

వీళ్లిద్దరి సైగలూ చాటునుంచి చూసిన సుబ్బారావ్ భార్యమీద భారీ ఎత్తున ఎగిరాడు. భర్తని వాజమ్మ కింద జమకట్టి పనమ్మాయితో ఆమె కుమ్మక్కవడాన్ని తీవ్రంగా నిరసించాడు.

సుభద్ర ఓ అరగంట కన్నీక కడవయ్యింది. ఊరుకోబెట్టి ఆమెనొక మంచి సినిమాకి తీసుకువెళ్లి హోటల్లో లంచ్ ఇప్పించవలసొచ్చింది. ఇలా భార్యభర్తల ప్రైవేట్ లైఫ్‌ని కూడా ఎఫెక్ట్ చేస్తున్న సత్తెమ్మ మీద మరింత కక్ష పెంచుకున్నాడు సుబ్బారావ్.

ఓ రోజు మధ్యాహ్నం సుబ్బారావ్ లేనప్పుడు సత్తెమ్మ దగ్గర కళ్ళ నీళ్ళు పెట్టుకుంది సుభద్ర. గిన్నెలు తోమి చేతులు కొంగుకు తుడుచుకుంటూ పక్కకొచ్చి కూర్చుంది. ముద్దుల పనమ్మాయి. నీ రాగాల పనమ్మాయి ఇలా చేసింది. అలా చేసింది అంటూ సతాయిస్తూ తేరూ, అలా ఇద్దరి మధ్యా తాను నలుగుతున్న తేరూవి వరించింది సత్తెమ్మకు.

"చూడు బిడ్డా! ఇన్ని రోజుల సందీ ఏదో సిన్నోడు అని ఊరుకున్నా! నాతో ఎదురు పడనీకి ధైర్యం లేక నిన్ను మద్దెలబెట్టి సత్యాస్తుండు. ఇంకోసారి నా పేరుతీస్తే సుబ్బారావ్ సార్ నా చెయ్యట్టుకున్నాడని కాలనీ అంతా బోయి చెబుతా. ఇగ జూస్కో జిందగీలో కార్యాలయినా మీరే జేస్కోవాల. ఇదే చెబతన్నా! ఇట్టనే బోయి చెప్ప "అంటూ" నీకేం బయ్యం నేదు. నా బిడ్డలాంటి దానివి అని ఊరడించింది సత్తెమ్మ.

ఓరోజు సాయంత్రం బిర్లామందిర్ వెనక కూర్చుని ప్రశాంతంగా కొబ్బరి ముక్క తింటున్నప్పుడు కోపంతో తనని నౌబత్ పహాడ్ మీదనుంచి తోసెయ్యడు కదా అని బెదురుతూ మనసులో బాలాజీకి దణ్ణం పెట్టుకుంటూ సత్తెమ్మ చేసిన హెచ్చరిక సుబ్బారావ్ చెవిన వేసింది సుభద్ర.

ఒక్కసారి మిస్సైతే సుబ్బారావ్ తలలో పేలివట్లయ్యి మ్రాన్పడిపోయాడు. ప్రత్యర్థి కొట్టిన చావుదెబ్బకి టోటల్ సరెండరయినప్పటి స్థితి! అన్యధా శరణం నాస్తి! త్వమేవ శరణం మమ! అన్నప్పటి వైరాగ్యస్థితి!

భర్త మొహం చూసే ధైర్యం లేని సుభద్ర కొబ్బరిముక్క తింటూ తలొంచుకొని ఉండడంతో అతని ముఖ పరిణామాలనామె గమనించలేదు.

ఎటువంటి స్పందన వినబడక పోవడంతో ఆమె మెల్లగా తలెత్తింది. ఆగ్రహోదగ్రుడవుతాడనుకున్న వాడల్లా అతి విశ్రాంతిగా ఆమెవైపు చూస్తున్నాడు భర్త. ఆమెకు షాక్ తగిలినంత పనయ్యింది. ఆమె చేతిలో చెయ్యిలేస్తూ "ఇదే ప్రమాణం చేస్తున్నాను సుభద్రా! ఇంకెప్పుడూ ఆమె గురించి కనీసం ఆలోచన కూడా చెయ్యను అన్నాడు గుడి శిఖరంవైపు చూస్తూ.

"సృష్ట్యాది నుండీ స్త్రీ చేతిలో పురుషుడు ఓడిపోతూనే ఉన్నాడు భవిష్యత్తులో కూడా ఓడిపోతూనే ఉంటాడు. స్త్రీకున్న బ్రహ్మాస్త్రం ఇదే. దీనిని ప్రయోగించిన తర్వాత మరి తిరుగులేదు. ఎవరన్నారు స్త్రీ బలహీనురాలని! మహాశక్తి సంపన్నురాలు స్త్రీ...

ఇలా సుబ్బారావ్ నోటి నుంచి ఆశువుగా వ్యాసాలు రాసాగినాయ్. సుభద్ర చిత్తరువులా నిలబడిపోయింది.

ఆ రోజునుండీ సుబ్బారావ్ సత్తెమ్మను పూర్తిగా మరిచిపోయి, పురుషవాదిగా మారిపోయి గొప్పరచయిత అయిపోయాడు ●